بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 09.06.2023 (Telugu)**

# బదర్‌తో పాటు వివిధ ఆరంభ యుద్ధములననుసరించి మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రలోని విశ్వాసభరిత పలు సంఘటనల ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 09.02.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ.
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ. اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. الرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ. إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ
نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ. صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి. వలస వెళ్లిన తర్వాత ఆరంభ స్థితులు, బదర్ యుద్ధ కారణములు, మక్కా అవిశ్వాసుల చర్యలు, వారి కుట్రలను నివారించుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేపట్టిన చర్యల ప్రస్తావన గత ఖుత్బాలో చేయబడెను. బదర్ యుద్ధము కంటే ముందు పలు సరాయాలు (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా పాల్గొనని యుద్ధములు), ఘజ్వాలు (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా పాల్గొన్న యుద్ధములు) సంభవించినవి. వాటితో పాటు యుద్ధము కొరకు మక్కా అవిశ్వాసులు చేపట్టిన సన్నాహాల పలు వివరములను నేడు ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్.

హిజ్రి మొదటి సం॥ రమజాన్‌లో సరయ్య హజ్రత్ హంజను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపిరి. దీనిని “సైఫుల్ బహ్ర్” అని కూడ అంటారు. తెల్లటి పతాకముండెను. అబూమర్సద్ (రజి) పతాకమును ఎత్తుకొనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ చిన్నాన హజ్రత్ హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (రజి)ను సైన్యాధ్యక్షునిగా నియమించిరి. 30 మంది వలసదారులు వీరి వెంట సైనికులుగా వెళ్లిరి. అబూజహల్ నాయతక్వములో సిరియా నుండి వస్తున్న ఒక బృందముతో వీరు ఐస్ అనే ప్రాంతములో ఎదురు పడిరి. ఇరు పక్షములు యుద్ధమునకు పోటీగా ఎదురెరుదుగా నిలబడిరి. కాని బనూ సులైమ్ తెగలోని ఒక నాయకుడు మధ్యవర్తిత్వము వహించి యుద్ధమును విరమింపజేసెను. కావున ఇరు పక్షములు తిరిగి వెళ్లిపోయెను.

ఇలాగే సరయ్య ఉబైద బిన్ హారిస్ జరిగినది. హిజ్రి ఒకటవ సం॥ షవ్వాల్ నెలలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబైద బిన్ హారిస్ (రజి)ను 60 మంది వలసదారుల సైన్యమునిచ్చి సనియ్యతుల్ మర్రహ్ వైపు పంపిరి. అక్కడ అబూసుఫ్యాన్‌తో పాటు ఉన్న 200 సైనికులకు వీరు ఎదురు పడిరి. ఇరు వైపుల నుండి కొన్ని బాణములు విసరబడెను. కాని క్రమ పద్ధతిలో యుద్ధము కాలేదు. ఇంతకు ముందెన్నడు ముస్లిములు–అవిశ్వాసులు పరస్పరం బాణములు విసురుకోలేదు. ముస్లిముల తరపున మొదటి బాణము హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రజి) విసిరి. ఇది ఇస్లామీయ చరిత్రలో ప్రప్రథమ బాణము. దీనిపై హజ్రత్ సాద్ గర్వ పడుట సమంజసమే. అనంతరం ఇరువురు తమ తమ ప్రాంతమునకు తిరిగి వెళ్లి పోయిరి.

ఇలాగే సరయ్య హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రజి) హిజ్రి ఒకటవ లేదా రెండవ సం॥లో

సంభవించినది. ఖురైషీల ఒక వ్యాపార బృందమును నిలువరించుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రజి)ను సైన్యాధ్యక్షునిగా నియమించి పంపిరి. ఖరార్ లోయ నుండి ముందు వెళ్లకూడదని ఆదేశించిరి. కాని వీరు ఖరార్ ప్రాంతమునకు చేరుకున్నప్పటికే ఆ బృందము వెళ్ళిపోయెను. కావున ఎలాంటి పోటీకి పాల్పడకుండా తిరిగి వచ్చేసిరి.

అనంతరం హిజ్రి రెండవ సం॥లో సఫర్ నెలలో ఘజ్వ వద్దాన్ సంభవించినది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 60, 70 మంది వలసదారులతో కలిసి వద్దాన్ వైపు వెళ్ళిరి. చరిత్రకారుడు ఇబ్నె సాద్ దృష్టిలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొన్న మొదటి ఘజ్వ ఇది. వారు స.అ.స మదీనాలో తమ బదులు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి)ను ఉపాధ్యక్షునిగా నయమించిరి. ఖురైషీల వ్యాపార బృందమును వారు స.అ.స. నిలువరించిదలచిరి. కాని వారు స.అ.స. అక్కడికి చేరుకోక ముందే ఆ బృందము వెళ్లి పోయెను. వారు స.అ.స. బనూ జమ్రహ్ నాయకుడు మఖ్షీ బిన్ అమర్ జమ్రీతో శాంతి ఒప్పందము కుదర్చుకొనిరి. దీని ప్రకారము ఇరువురు ఒకరు మరొకరిపై దాడి చేసుకోరు, అలాగే మిత్ర పక్ష శత్రువుకు సహకరించరు. ఈ ప్రయాణములో వారు స.అ.స. 15 రోజులు మదీనా నుండి బయట గడిపిరి.

హిజ్రి రెండవ సం॥ రబీవుల్ అవ్వల్ నెలలో ఘజ్వా బవాత్ సంభవించినది. హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ (రజి)ను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు అధ్యక్షునిగా నియమించి, తమ ఇద్దరు అనుచరులతో కలిసి ఖురైషీల బృందమును నిలువరించుటకు బయలు దేరిరి. ఈ బృందములో ఉమయ్య బిన్ ఖల్ఫ్‌తో పాటు మరో వంద మంది ఖురైషీలు, 2500 ఒంటెలు ఉండెను. బవాత్ చేరుకోగా వారి స.అ.స.కు ఎవరు తారస పడలేదు. కావున వారు స.అ.స. మదీనాకు తిరిగి చేరుకొనిరి. పతాకము రంగు తెల్లగా ఉండెను. దానిని హజ్రత్ సాద్ బిన్ అబి వఖ్ఖాస్ (రజి) ఎత్తుకొని ఉండిరి.

ఘజ్వా ఉషైరహ్: ఖురైషీల ఒక వ్యాపార బృందము మక్కా నుండి బయలు దేరినదని వారు సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాచారము అందినది. వచ్చే లాభమును ముస్లిములకు విరుద్ధంగా యుద్ధములో వెచ్చించాలని మక్కా వారు తమ వ్యాపార పెట్టిబడి మొత్తం ఇందులో పెట్టిరి. కనుక హిజ్రి రెండవ సం॥ జమాదిఉల్ ఊలా లేదా జమాదిఉస్సానిలో 150 లేదా 200 మంది అనుచరులతో బయలు దేరిరి. వారు స.అ.స. ఉషైరహ్ చేరుకున్నప్పుడు ఆ బృందము కొద్ది రోజుల క్రితమే వెళ్ళి పోయిందని తెలిసినది. కొన్ని రోజులు విడిది చేసి బనూ ముద్లజ్, బనూ జమ్ర తెగలతో శాంతి ఒప్పందము చేసుకొని వారు స.అ.స. మదీనాకు తిరిగి వచ్చేసిరి. ఖురైషీల ఇదే బృందము సిరియా నుండి తిరుగు ప్రయాణమైనప్పుడు వారు స.అ.స. రెండవ సారి వెంబడించుటకు బయులు దేరగా బదర్ యుద్ధము సంభవించినది.

ఘజ్వ బదరుల్ ఊలా: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఘజ్వ ఉషైరహ్ నుండి తిరిగి వచ్చిన తర్వాత పది రోజులు కూడ గడవక ముందే కుర్జ్ బిన్ జాబిర్ మదీనాలోని కంచెపై దాడి చేసెను. వారు స.అ.స. అతనిని వెంబడించుటకు బయలు దేరిరి. అప్పుడు జైద్ బిన్ హారిస (రజి) ను తమ బదులు అధ్యక్షునిగా నియమించిరి. వారు స.అ.స. సఫ్వాన్ లోయకు చేరుకొనిరి. కాని కుర్జ్ బిన్ జాబిర్ ఎంతో వేగంగా ముందుకు వెళ్ళి పోయెను. వారు స.అ.స. అతనిని పట్టుకోలేక పోయిరి. కావున వారు స.అ.స. తిరిగి మదీనాకు వచ్చేసిరి. దీనిని బదరుల్ ఊలా ఎందుకంటారనగా బదర్‌లోని ఒక వైపు సఫ్వాన్ ప్రాంతమునకు ముస్లిముల సైన్యము చేరుకొనెను.

కుర్జ్ బిన్ జాబిర్ గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వివరంగా వ్రాసిరి. కుర్జ్ బిన్ జాబిర్ చేసిన ఈ దాడి ఏదో సామాన్య గ్రామీణ విధ్వంసం కాదు. నిశ్చయముగా అతడు

ఖురైషీల తరపున ముస్లిములకు వ్యతిరేకంగా ప్రత్యేక సంకల్పముతో వచ్చెను. అతడు స్వయంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రాణ నష్టము కలిగించుటకు వచ్చి ఉండవచ్చును. కాని ముస్లిములు జాగ్రత్తగా ఉన్నందున అతడు వారి ఒంటెలను దోచుకొని వెళ్లి పోయెను. మదీనాపై అకస్మాత్తుగా పదే పదే దాడులు చేసి ముస్లిములను అంతమొందించాలని మక్కా ఖురైషీలు భావిస్తుండిరని దీనితో తెలుస్తుంది. ఇంతకు ముందే ముస్లిములకు ఖడ్గముతో యుద్ధము చేయు అనుమతి లభించెను. వారు ఆత్మ రక్షణ భావనతో కొన్ని ఆరంభ చర్యలు చేపట్టడం మొదలు పెట్టిరి. కాని ఇప్పటి వరకు వారు ఆచరణాత్మకంగా అవిశ్వాసులకు ఎలాంటి ధన, ప్రాణ నష్టము కలిగించలేదు. వాస్తవానికి కుర్జ్ బిన్ జాబిర్ దాడి వలన ముస్లిములకు నిస్సందేహంగా నష్టము వాటిల్లినది. ముస్లిముల తరపున ఖురైషీల సవాలును స్వీకరించిన తర్వాత కూడ వాస్తవ రీతిలో అవిశ్వాసులే మొదట యుద్ధమును ప్రారంభించిరి.

సరయ్యా అబ్దుల్లాహ్ బిన్ జహ్ష (రజి) మక్కాకు సమీపములో నఖ్ల అనే లోయ ఉన్నది. దీని గురించి ఇట్లు వ్రాసి ఉన్నది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రజబ్ నెలలో అబ్దుల్లాహ్ బిన్ జహ్ష (రజి)ను ఎనిమది మంది వలసదారులతో పంపిరి. హజ్రత్ సాద్ బిన్ అబి వఖ్ఖాస్ (రజి), హజ్రత్ అత్బ బిన్ ఘజ్వాన్ (రజి) ఒంటె తప్పిపోయెను. దానిని వెతుకుటలో వారు వెనకబడి పోయిరి. మిగతా వారందరు నఖ్ల చేరుకొనిరి. అక్కడ ఖురైషీలు ముస్లిములను చూసి భయపడిరి. నిషేధిత నెలల్లో రజబ్ నెల చివరి రోజు అది. వీరిని విడిచి పెట్టినచో వీరు తప్పించుకుంటారు. కావున ఖురైష్‌పై దాడి చేసి వారి నాయకుడు అమర్ బిన్ హజ్రమీని హతమార్చిరి. అబ్దుల్లాహ్ బిన్ జహ్ష (రజి) ఇద్దరు ఖైదీలను, ఒంటెలను తమ వెంట తీసుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు మదీనాకు చేరుకొనిరి. మీరు నిషేధిత నెలలో యుద్ధము చేయుటకు నేను మీకు అనుమతి ఇవ్వలేదని తెలపుతు ఏదేని వస్తువును కూడ స్వీకరించుటకు నిరాకరించిరి. నిషేధిత నెలలో చేయబడిన ఈ దాడి గురించి ముస్లిములకు భరోసా, ఆత్మ శాంతిని కిలిగిస్తు అల్లాహ్ తఆలా అల్ బఖరహ్ అధ్యాయములోని 218వ సూక్తిని అవతరింప జేసెను. దీనితో ముస్లిములకు కొంత మనశ్శాంతి కలుగగా ఖురైషీలు కూడ కొంత చల్లబడిరి. ఎందుకనగా దైవవాణి అందినదని వారికి తెలిసినది. హజ్రత్ సాద్ బిన్ అబి వఖ్ఖాస్ (రజి), హజ్రత్ అత్బ బిన్ ఘజ్వాన్ (రజి) తిరిగి వచ్చిన తర్వాత ఖురైషీల ఇద్దరు ఖైదీలను నష్టపరిహారము తీసుకొని వదిలి పెట్టిరి.

బదరుల్ కుబ్రా యుద్ధము: పవిత్ర ఖుర్ఆన్‌లో ఇది ‘యౌముల్ ఫుర్ఖాన్’ అనబడెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఫుర్ఖాన్ అనగా బదర్ యుద్ధపు రోజే. ఆ రోజు వ్యతిరేకుల పెద్ద పెద్ద నాయకులు హతమైరి. ముస్లిములకు విజయము, ఆధిక్యత లభించెను. ఫుర్ఖాన్ అనే పదమునకు భావము తెలుపుతు మరో చోట హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) ఇట్లనిరి. శత్రువుల నడ్డి విరిగి పోవు దినమును ఫుర్ఖాన్ అంటారని ఖుర్ఆన్ ద్వారా నాకు తెలిసినది. ఇది బదర్ యుద్ధము జరిగిన రోజు.

ఈ యుద్ధమును రెండవ బదర్, బదరుల్ కుబ్రా, బదరుల్ ఉజ్మా, బదరుల్ ఖితాల్ అని కూడ అంటారు. అబూసుఫ్యాన్ ఖురైషీల ఒక బృందమును తీసుకొని తిరిగి వస్తున్నాడని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినది. ఇందులో ఒక వెయ్యి ఒంటెలుండగా ఖురైషీల పెట్టుబడి పెద్ద మొతంలో ఉండెను. 30, 40 లేదా 70 మంది ఉండిరి. ఇదే బృందమును వెంబడించుటకు వారు స.అ.స. ఇంతకు ముందు సైతం బయలు దేరి ఉండిరి. ఈ యుద్ధము కొరకు వారు స.అ.స. జమాదిఉల్ ఊలా లేదా జమాదివుల్ ఆఖర్ హిజ్రి రెండవ సం॥లో బయలు దేరిరి. ముస్లిములు దోచుకోవడానకే ఈ యుద్ధము చేశారని కొందరు అవగాహన లేని వ్యక్తులు విమర్శిస్తారు. కాని సీరత్ ఖాతమున్నబియ్యీన్

పుస్తకములో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇట్లు వివరించారు. ఈ బృందమును నిలువరించుటకు బయలు దేరుట ఏమాత్రం విమర్శించదగ్గ విషయము కాదు. ఎందుకనగా ఈ బృందము అసాధారణ బృందము. దీని లాభము ముస్లిములకు వ్యతిరేకంగా ఖర్చు చేయాలని నిర్ణయించబడెను. దీని లాభమును ఉహద్ యుద్ధ సన్నాహాలలో ఖర్చు చేయబడెనని చరిత్ర ద్వారా రుజువగుతుంది. కావున దీనిని నిలువరించుట యుద్ధ ప్రణాళికలలో ఒక ముఖ్యమైన భాగముగా వర్ణించబడెను.

ఈ బృందము గురించి సమాచారము తెలుసుకొనుటకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ (రజి), హజ్రత్ సయీద్ బిన్ జైద్ (రజి)ను ముందుకు పంపిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలిసి ఈ బృందమును నిలువరించుటకు బయలు దేరినారని అబూసుఫ్యాన్‌కు తెలిసెను. ఈ వార్త విని అతడు చాలా భయపడి, తన ఒక దూతను మక్కాకు పంపెను. స్వయంగా అబూసుఫ్యాన్ బదర్ మార్గమును విడిచి మరో దారి గుండా వేగంగా ముందుకు వెళ్ళెను.

దీని గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అత్తమ్మ (పుప్పమ్మ) ఆతిక బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ ఒక విచిత్ర స్వప్నము చూసిరి. అది తర్వాత పూర్తి అయ్యెను. అబూసుఫ్యాన్ దూత చేరక మూడు రోజుల ముందు వారు స్వప్నములో ఇట్లు చూసిరి. ఒక వ్యక్తి ఒంటెపై స్వారి అయి అబ్తహ్ మైదానములో, అనంతరం ఖానా కాబా పైకప్పుపై, మరల అబూఖైస్ పర్వత శిఖరముపై నిలబడి గట్టిగా ప్రజలను తమ హత్య చేయబడు స్థలములకు మూడు రోజుల లోపల చేరుకోవాలని ప్రకటిస్తుండెను. అనంతరం అతడు ఆ పర్వతము పైనుండి ఒక రాయిని క్రిందికి తోసి వేసెను. అది క్రిందికి చేరకున్నప్పుడు ముక్కలు ముక్కలై మక్కాలోని గృహములలో ఒక్కటి మిగలకుండా ప్రతి గృహములో ఆ రాయి ఒక ముక్క పడెను. వారు ఈ స్వప్నమును తమ సోదరుడు హజ్రత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (రజి) కు చెప్పెను. తర్వాత వ్యాపిస్తు వ్యాపిస్తు అబూజహల్‌కు కూడ తెలిసెను. అబూజహల్ ఇట్లనెను. మూడు రోజుల వరకు మేము నిరీక్షిస్తాము. ఇలాగే జరిగినచో సరే. లేనిచో మొత్తం అరబ్‌లో మీరే పెద్ద అబద్దీకులని ఒక పత్రము వ్రాసి ఖానా కాబాకు వేలాడదీయుము. తర్వాత బనూఅబ్దుల్ ముత్తలిబ్ మహిళలు చెప్పినందున అబూజహల్‌ను దండించుటకు హజ్రత్ అబ్బాస్ (రజి) ఖానా కాబాకు చేరుకొనిరి. కాని వారి దృష్టి మొత్తం అబూసుఫ్యాన్ పంపిన దూత వైపు మరలెను. ఎందుకనగా అతని పరిస్థితి చాలా భయంకరంగా ఉండెను. ముస్లిముల దాడి గురించి మక్కా వారికి వార్త అందించడానికి అతడు పంపబడెను. అబూసుఫ్యాన్ బృందమును రక్షించాలని అతడు పదే పదే ప్రకటిస్తుండెను. ఖురైషీలు ఇంతకు ముందే యుద్ధము కొరకు సాకులు వెతుకుతుండిరి. ఈ ప్రకటనతో వారికి కావలసిన సాకు లభించినది. తద్వారా వారు యుద్ధము కొరకు పూర్తిగా సన్నాహాలు మొదలు పెట్టిరి.

దీని మరిన్ని వివరములు తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ، عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*